---

ఆల్చిప్ప లాంటి నీ కళ్ళు రెండు తిప్పుతూ హైరాన పెట్టకే పిల్లా పిల్లా...

జామకాయలాగా మంచి దోరగున్న ఈడుతో ఊరించి చంపకే పిల్లా పిల్లా...

చక్కెర కలిపిన పటాసులా ఆ చిటపటలేంటే బాలా...

విప్పొదిలేసిన కొళాయిల చిరునవ్వులు రువ్వే గలా గలా...

తొలిసారి ప్రేమలో ఇలా ఎలా జారిపడ్డాను వెలాకిలా..

సువర్ణ సువర్ణ సువర్ణ నీ పేరుంది నాలిక చివర్న.. సువర్ణ సువర్ణ సువర్ణ నను కట్టేయి కొంగుకి చివర్న..

హే కదాకళి చూసా నీ నడకల్లో.. / చూసా నీ నడకల్లో..

హే హే నాగావళి హోయలున్నవె మెలికల్లో.. / హోయలున్నవె మెలికల్లో..

బుసగొట్టకె బంగారి.. నసబెట్టకె నాంచారి.. తలదిప్పుకు పోకే టప్పుక్కున, ఇక పెట్టకు నన్నే ఇరుక్కున..

తెగ బెట్టు చేస్తవె బజారున, చుట్టు జనాలు చుడాలనా.. || సువర్ణ ||

హే అనార్కలి అరసున్నా నడుముల్లో.. / అరసున్నా నడుముల్లో..

హే హే దీపావళి వచ్చింది మే నెల్లో.. / వచ్చింది మే నెల్లో..

నడి రాతిరి తెల్లారి.. పోతున్న పొలమారి.. నువు కాదని అంటే పుసుక్కున, ప్రాణం పోద పుటుక్కున..

నా మనసునాపడం అయ్యేపనా, నువ్వు కారాలు నూరేసినా...

ఆల్చిప్ప లాంటి నీ కళ్ళు రెండు తిప్పుతూ హైరాన పెట్టకే పిల్లా పిల్లా...

జామకాయలాగా మంచి దోరగున్న ఈడుతో ఊరించి చంపకే పిల్లా పిల్లా...

చక్కెర కలిపిన పటాసులా ఆ చిటపటలేంటే బాలా..

విప్పొదిలేసిన కొళాయిల చిరునవ్వులు రువ్వే గలా గలా...

తొలిసారి ప్రేమలో ఇలా ఎలా జారిపడ్డాను వెలాకిలా..

సువర్ణ సువర్ణ సువర్ణ నీ పేరుంది నాలిక చివర్న.. సువర్ణ సువర్ణ సువర్ణ నను కట్టేయి కొంగుకి చివర్న..

www.telugulyrics.org



Contributed By: Abhilash